విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం: 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా


ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



అనకాపల్లి | సంపుటి: 3 | సంచిక: 324 | సోమవారం | 28-04-2025 | ఎడిటర్: చింతమనేని అనీల్ కుమార్ | పేజీలు : 8 | వెల : 3.00

## బటన్ నొక్కే ముఖ్యమంత్రి ని కాదు చంద్రబాబు



అమరావతి పెన్ సత్తా : టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు అంటేనే రాజకీయ అనుభవశాలి. ఆయన మాట్లాడే ప్రతి మాట వెనక ఎంతో అర్థం ఉంటుంది. ఆయన ఆలోచనలు ఆచరణలూ కూడా చాలా వ్యూహాత్మకంగా ఉంటాయి. బటన్ నొక్కడం అన్నది మూలనున్న ముసలమ్మ కూడా చేస్తుంది. ఈ జగన్ చేసేది ఏమిటి గొప్పా అని విపక్షంలో ఉన్నపుడు తీవ్రంగా విమర్శించిన చంద్రబాబు ఇపుడు తాను అధికారం లోకి వచ్చాక బటన్ నొక్కడం లేదు. బటన్ నొక్కడం మీ వల్ల కావట్లేదా బాబూ అని వైసీపీ నేతలూ తరచూ ప్రశ్నిస్తూంటారు. వారి దృష్టిలో బటన్ నొక్కడం అంటే జగన్ వల్లనే సాధ్యపడు తుందని చెప్పడమే అంటున్నారు. అయితే బాబు సంక్షేమం ఎలా ఉంటుందో ఆయన మార్క్ ఏమిటో ఆయనే చెప్పుకున్నారు. నేను ఎక్కడో మూలన కూర్చుని బటన్ నొక్కే సీఎం ని కాను అని శ్రీకాకుళం పర్యటనలో బాబు అన్నారు. అందుకే నేను బటన్ నొక్కనని ఆయన స్పష్టం చేశారు. గత పాలకుల మాదిరిగా బటన్ నొక్కి ప్రచారం చేసుకోవడం నాకూ వచ్చు కానీ చేయాల్సింది అది కాదని బాబు చెప్పు కొచ్చారు. ప్రజలను నేరుగా కలిస్తేనే వారి సమస్యలు తెలుస్తాయని అవి పరిష్కారానికి నోచుకుంటాయని చంద్రబాబు చెప్పారు. అదే తన విధానం అన్నారు. అంతే కాదు ప్రజలందరికీ సంక్షేమం అందించడమే తన ధ్యేయమని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలను న్యాయం చేసిన ఘనత తమదే అన్నారు. 2014 లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని చెప్పారు. ఇక 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టామని ఆయన అన్నారు. అంతే కాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చిందని చెప్పారు. మత్స్యకారుల పిల్లలకు ప్రత్యేకంగా ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశాము.. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఇదిలా ఉంటే వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారుల కుటుంబాలకు భృతి కింద పది వేలు ఇస్తే దానికి ఇరవై వేలకు పెంచామని బాబు చెప్పారు. ఇలా ఒక్కసారిగా రెట్టింపు చేసిన క్రెడిట్ కూటమి ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. మరో వైపు చూస్తే కనుక బటన్ నొక్కుతూ నాలుగు గోడల మధ్యన జగన్ గడిపారు అని తాను మాత్రం ప్రజల కోసం పనిచేస్తూ వారి పథకాలను వారి వద్దకే ఇస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాను అని బాబు గట్టిగా చెబుతున్నారు అని అంటున్నారు. బాబు ఏ పథకం అయినా ప్రజల మధ్యనే ప్రారంభిస్తున్నారు. అంతే కాదు వారితో మమేకం అవుతున్నారు. వారి అభిప్రాయలను తెలుసుకుంటున్నారు. ఈ విధంగా చేయడం ద్వారా వారి మెప్పుని పొందుతునారు అని అంటున్నారు. నిజం చెప్పాలంటే బాబు చేసిందే కరెక్ట్ అని అంతా అంటున్నారు. ప్రజల వద్దకు వచ్చి వారికి పథకాలను అందించడం ద్వారా కూటమి ప్రభుత్వం గ్రాఫ్ ని కూడా బాబు పెంచుతున్నారు అని అంటున్నారు. ఈ విధంగా చేయలేక పోవడం వల్లనే వైసీపీ ప్రభుత్వం ప్రజలకు దూరం అయింది అని అంటున్నారు ఏది ఏమైనా అనుభవం ప్లస్ వ్యూహాలు దటీజ్ బాబు అని అంటున్నారు. బాబుకు బటన్ నొక్కడం వచ్చు. అంతకంటే ఎక్కువగా ప్రజలతో కనెక్ట్ అవడం బాగా వచ్చు అని అంటున్నారు. మరి వైసీపీ ఈ రాజకీయ పాఠాలను సూత్రాలను తెలుసుకుంటుందా అన్నదే చూడాల్సి ఉంది.

## నిర్మాణ కార్మికుడుగా మారిన మంత్రి నిమ్మల



పాలకొల్లు పెన్ సత్తా ఏప్రిల్ 27 : ఏ పనైనా ఆదేశాలు ఇచ్చి చేయించడం కంటే ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారని తెలుగుదేశం శాసనసభ్యులు ఆచరిస్తూ కూలీల అవతారం ఎత్తుతున్నారు. మొన్న రాప్తాడు ఎమ్మెల్యే ఆలయ రిపేర్ల పనిలో రాళ్లు, ఇసుక మోస్తే, రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు మండలం చింతపర్రు అరుంధతి పేటలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు పిక్క ఎత్తుతూ శ్రమదానం చేశారు. స్లాబ్ పనుల్లో కార్మికులతో కలిసి ఇసుక, కంకర సిమ్మెంటును గమేలతో మోసారు. అంబేద్కర్ విగ్రహ స్లాబ్ ను సొంత ఖర్చులతో నిర్మించడంతో పాటు పనుల్లోను కార్మికులతో మమేకమైనారు. నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని తెలిపారు. మహనీయుల విగ్రహాల స్థాపన, వాటి పరిరక్షణ పనుల్లో స్వయంగా పాల్గొంటే ఎంతో సంతృప్తినిస్తుందని మంత్రి నిమ్మల చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి వేడుకలను సంవత్సరం పొడవునా ఘనంగా నిర్వహించానని మంత్రి చెప్పారు. డా. బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తోనే రాజకీయాల్లోకి వచ్చానని మంత్రి చెప్పారు. డా.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ వాదిగా ప్రజాసేవలో నిరంతరం శ్రమిస్తున్నానని మంత్రి నిమ్మల అన్నార.

## వచ్చేది బీఆర్ఏస్సే వేధిస్తున్న పోలీస్ లెక్క తెలుస్తాం కెసిఆర్

**– జగన్ బాటలో పోలీసులకు వార్నింగ్ ఇచ్చిన కేసీఆర్**

తెలంగాణ పెన్ సత్తా : బీఆర్ఎస్ రజతోత్సవర సభకు తరలి వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను, ప్రజలను పోలీసులు అడ్డుకుంటున్నారని మండి పడ్డారు కెసిఆర్. వరంగల్ లోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవర బహిరంగ సభలో గులాబీ బాస్ కేసీఆర్ ప్రసంగిస్తూ, పోలీసులు ఎందుకు తొందర పడుతున్నారు, బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు, పోలీసులు ఇవాళ డైరీలో రాసుకోవాలి, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే, ఇది ఆపడం ఎవరితరం కాదు, మా కార్యకర్తలను, నేతలను, ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రతి పోలీస్ లెక్క అధికారం లోకి వచ్చిన వెంటనే తెలుస్తాం అంటూ గులాబీ బాస్ ఘాటుగా హెచ్చరించారు. ఇక నుంచి నేను బయలు దేరతా ఎవరి లెక్కలు ఏంటో తీద్దాం, కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం, కరెంట్ సరఫరా, రైతు బంధు, ధాన్యం కొనుగోళ్లలో, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్, అబద్ధపు వాగ్దానాలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం, 20-30 శాతం కమీషన్లు తీసుకోవడమే కాంగ్రెస్ పని అని కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గోల్ మాల్ చేయడంలో, అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ పార్టీని మించిన పార్టీ లేదు. ఇక్కడ ఉన్నోళ్ళు చాలరని, ఢిల్లీ నుండి డూప్లి కేట్ గాంధీ లు కూడా వచ్చి స్టేజీల మీద చప్పట్లు కొట్టి, డాన్సులు వేసి మరీ లేనిపోని హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు ఎన్నో చెప్పారు. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. మేము పింఛను రూ.2 వేలు ఇస్తే, కాంగ్రెస్ వాళ్లు రూ.4 వేలు ఇస్తామన్నారు. ఇచ్చారా ?. మేము రైతు బంధు రూ.10 వేలు ఇస్తే, వాళ్లు రూ.15 వేలు ఇస్తామన్నారు ఇచ్చారా.చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని చెప్పారు ఇచ్చారా?. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు చేశారా ?. కల్యాణ లక్ష్మీ స్కీమ్తో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు ఇచ్చారా ? అని ప్రశ్నించారు. ఇప్పటికీ కూడా పించన్లు ఏమాత్రం పెరగలేదు. రైతులకు రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో హామీలిచ్చి ప్రజలను తప్పుదారి పట్టించారు. ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొనే పరిస్థితి తీసుకొచ్చారు. 2014 కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయంటూ కేసీఆర్ ధ్వజమెత్తారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం మీ తరమా, అని తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండి పడ్డారు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారు, ఇది సాధ్యమా మన సభకు ప్రజలు రాకుండా అనేక ఆటంకాలు సృష్టిస్తున్నారు, బీఆర్ఎస్ సభల్ని ఆపుతారా, ఈ ప్రభంజనాన్ని ఎలా ఆపుతారన్నారు. కేసీఆర్ కిట్స్ ను ఎందుకు బంద్ చేశారు, ఎవరైనా వాటిని ఆపుతారా, ప్రభుత్వం నడపడం చేతకాక ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీని తీసుకొచ్చారు, అది మంచి పథకమని నేను కొనసాగించాను. ఆరోగ్య శ్రీ పథకం పేరు కూడా మార్చకుండా, మేము కొనసాగించామని కేసీఆర్ వెల్లడించారు. కానీ, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేసీఆర్ కిట్స్ ను ఎందుకు బంద్ చేశారు అని అడిగారు. పేదల కోసం తీసుకొచ్చి ఈ పథకాన్ని ఆపడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ప్రభుత్వం నడపడం చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఉగ్రదాడి దుర్మార్గాన్ని ప్రతిభింభిస్తోంది ప్రధాని మోదీ



న్యూ దిల్లీ : పెహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృదయాన్నీ బద్ధలు కొట్టిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మన్‌కీ బాత్ 121 వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. పెహల్గామ్‌లో జరిగిన ఈ దాడి ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి దుర్మార్గాన్ని ప్రతిభింభిస్తోందని అన్నారు. కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనడం, విద్యా అభివృద్ధి, స్థానిక ప్రజల ఆర్థిక అభివృది, రాజకీయ అభివృద్ధి, టూరిజం అభివృద్ధి దేశ శత్రువులకు, జమ్మూ కశ్మీర్ శత్రువులకు నచ్చలేదన్నారు. ఉగ్రవాదులు, వారి యజమానులు, కశ్మీర్‌ను మరోసారి నాశనం చేయాలని కోరుకుంటున్నారని, అందుకే ఇంత పెద్ద కుట్ర జరిగిందన్నారు. ఉగ్రవాదం పై జరిగే ఈ యుద్ధంలో దేశ ఐక్యత మన అతి పెద్ద బలమని, ఈ సవాల్‌ను ఎదుర్కోవాలనే మన సంకల్పాన్ని మనం బలోపేతం చేసుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు.

## పాక్ పౌరులకు డెడ్ లైన్ ముగిసింది

**– భారత్‌లో ఉంటే 3 ఏళ్లు జైలు, రూ.3 లక్షల ఫైన్**



న్యూ దిల్లీ : వివిధ వీసాల పై భారత్‌కు వచ్చి ఉంటున్న పాక్ ప్రజలు స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు ముగిసింది. దీంతో దేశంలో ఇంకా ఎవరైనా పాక్ జాతీయులు ఉంటే వారి పట్ల కఠినంగా వ్యవహరించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికీ పాక్ వాసులు ఎవరైనా భారత్‌లో ఉంటే వారికి జైలు శిక్షతో పాటు భారీగా జరిమానా విధించనున్నట్లు కేంద్రం తెలిపింది. మెడికల్ వీసాల మీద భారత్‌కు వచ్చిన వారికి ఈనెల 29 వ తేదీ వరకు అవకాశం కల్పించింది పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి. ఈ దాడికి ప్రతీకారంగా పాక్ పై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ-సీసీఎస్ ఇటీవల 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ప్రధానంగా భారత్‌లో ఉంటున్న పాక్ దేశస్థులు ఈ నెల 27 వ తేదీ లోపు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. సార్క్ వీసాల పై భారత్ కు వచ్చిన వారికి ఈ గడువు విధించింది. ఈ నేపథ్యం లోనే తాజాగా ఈ గడువు ముగియడం తో తదుపరి ఉత్తర్వులు జారీ చేసింది. గడువు ముగిసిన తర్వాత కూడా భారత్ లోనే ఉన్న పాక్ వాసులకు గట్టి షాక్ ఇచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎవరైనా పాక్ వీసాల తో ఇంకా భారత్ లో ఉంటే వారికి ఫైన్, జైలు శిక్ష విధించాలని నిర్ణయించింది. ఇక అనారోగ్య కారణాలతో మెడికల్ వీసా కలిగి ఉన్నవారికి మాత్రం మరో రెండు రోజుల సమయం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా గడువు దాటినా ఇక్కడే ఉంటే వారి పై ఉక్కుపాదం మోపేందుకు కేంద్రం సిద్ధమైంది. తరువాతి బాగం 2 పేజీలో..



## జూన్ 1 నుంచి కొత్త రేషన్ సరుకుల పంపిణీ

అమరావతి పెన్ సత్తా : రాష్ట ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలు, సామాజిక సేవలను మరింత సమర్థంగా అందించే దిశగా అడుగులేస్తున్నాయి. వాయిదా పడిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ త్వరలోనే అమలుకు రానుంది. డిజిటల్ రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారు చేయబడింది. ఇది లబ్దిదారుల కోసం మరింత సౌకర్యంగా మారుతుందని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పోషక విలువలతో కూడిన కంది పప్పు, తృణధాన్యాలు అందించనుంది. రేషన్ కార్డుదారులకు ఇచ్చే ఈ సరుకులను జూన్ నెల నుంచి అమలు లోకి తీసుకొస్తున్నారు. రేషన్ సరుకులతో పాటు సబ్సిడీ పై కిలో కంది పప్పు, రాగులు ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేసారు. ఈ మేరకు రాష్ట్రం లోని 1.46 కోట్లకు పైగా ఉన్న రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సరిపడేలా కంది పుప్పు, ఏడాదికి సరిపడా రాగుల సేకరణ కోసం పౌరసరఫరాల సంస్థ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. రేషన్ కార్డు దారులతో పాటు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఐసీడీఎస్ లబ్ధిదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సరిపడేలా రూ.500 కోట్ల విలువైన 47,037 టన్నుల కందిపప్పు, రూ.100 కోట్లకు పైగా విలువైన 25 వేల టన్నుల రాగులు సేకరిస్తోంది. పంచదార సేకరణ పై చర్యలు 43,860 టన్నుల ఐఎస్ఎస్ గ్రేడ్ పంచదార సేకరణ ప్రక్రియను జూన్ నుంచి నవంబరు నెల వరకు అమలు చేయాలని నిర్ణయించారు. ఈ పంచదార ఎంఎల్ఎస్ పాయింట్లకు పంపిణీ చేయబడుతుంది. టెండర్ల ప్రక్రియ ముగియడంతో నాణ్య మైన కంది పప్పును కిలో ప్యాకెట్ల రూపంలో రాష్ట్రం లోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లకు రవాణా చేయనున్నారు. రాగులను క్వింటాళ్ల లెక్కన గోనెసంచుల్లో రవాణా చేయనున్నారు. ఇక ప్రభుత్వం ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైన కసరత్తు చేస్తోంది. దీనికి ముందుగానే లబ్దిదారులు ఈ కేవైసీ ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఆ తరువాత కొత్త కార్డుల దరఖాస్తుల పరిశీలన కొత్తవి జారీ పైన మార్గదర్శకాలను ప్రభుత్వం వెల్లడించనుంది.కేవైసీ ప్రక్రియ పై స్పష్టత రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు లోగా కేవైసీ (కస్టమర్ వ్యరిఫికేషన్ సిస్టమ్) పూర్తి చేయాలని స్పష్టత ఇచ్చింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే కొత్త కార్డులు జారీ చేయబడ్డాయి. కేవైసీ ప్రక్రియ 2025 మార్చి 31 నాటికి పూర్తయ్యేలా చేసేందుకు అన్ని రేషన్ కార్డుదారులు ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలి. ఈ గడువులో రేషన్ కార్డు లింక్ చేయని వారికి రేషన్ సబ్సిడీ రద్దు అవుతుంది. నకిలీ రేషన్ కార్డులు తొలగించి అర్హత కలిగిన లబ్దిదారులకు మాత్రమే రేషన్ సబ్సిడీ అందించడం ఈ కేవైసీ ప్రక్రియ ద్వారా సాధ్యం అవుతుంది ఈకేవైసీ పూర్తి చేయడానికి గడువు రేషన్ కార్డు బ్యాంకులు ఈ కేవైసీ ప్రక్రియను 2025 మార్చి 31నాటికి పూర్తి చేయాలని తొలుత భావించినా ఈ నెల (ఏప్రిల్) నెలాఖరు వరకు సమయం ఇచ్చారు. ఆ తర్వాత మీరు ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రేషన్ కార్డునుంచి మీ పేరు తొలగించనున్నారు.



# సంపాదకీయం

## అటారీ చెక్ పోస్ట్ మూసివేత వల్ల ఎవరికి ఎక్కువ నష్టం?

పహల్గాం తీవ్రవాద దాడి తర్వాత ఏప్రిల్ 23 న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ దాడి తర్వాత ప్రభుత్వం తీసుకున్న ఐదు ముఖ్యమైన నిర్ణయాలను ఆయన వివరించారు. వాటిలో పంజాబ్ లోని అటారీ ఇంటి గ్రేటెడ్ చెక్ పోస్ట్ ను వెంటనే మూసి వేస్తున్నట్లు ప్రకటించడం ముఖ్యమైన నిర్ణయం. ఈ నిర్ణయాలను భద్రతా వ్యవహారాల క్యాబినెట్‌లో కమిటీ సమావేశంలో తీసుకున్నారు. ఈ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. ఇప్పటి వరకు సరైన పత్రాలతో అటారీ చెక్ పోస్ట్ ద్వారా భారతదేశం లోకి ప్రవేశించిన వారు మే 1 లోపు పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లాలని సీసీఎస్ నిర్ణయాలు పేర్కొన్నాయి. అయితే, ఇక్కడ గమనించాల్సిన అంశం ఏంటంటే ఈ వ్యవహారాల్లో ఎక్కడా కూడా పాకిస్తాన్ పేరును ప్రస్తావించలేదు భారత ప్రభుత్వం. పహల్గాం దాడితో సరిహద్దు ఆవలి వారికి సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. అటారీ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ద్వారా వ్యాపారం భారత ప్రభుత్వంలో సీసీఎస్ ( క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ) సమావేశం తర్వాత పాకిస్తాన్ ప్రభుత్వంలో ఒక సమావేశం నిర్వహించింది. భారత్ తో వ్యాపార సంబంధాలన్నింటిని పూర్తిగా తెంచేసు కుంటున్నట్లు, మూడో దేశం ద్వారా జరిగే ట్రేడింగ్‌ను కూడా నిలిపేస్తున్నట్లు పాకిస్తాన్ వెల్లడించింది. వ్యాపారం నిలిపివేత నిర్ణయంతో రెండు దేశాల మధ్య వాణిజ్యం ఎలా ఉంటుంది, ఎవరు ఎవరికి ఏం అమ్ముతున్నారు, ప్రభుత్వాల నిర్ణయాల ఫలితం ఎలా ఉండబోతోంది? అన్నది చర్చనీయాంశంగా మారింది. అటారీ చెక్ పోస్ట్‌ను అటారీ ల్యాండ్ పోర్ట్ అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశంలో తొలి ల్యాండ్ పోర్టు. అమృత్ సర్ కు ఇది సుమారు 28 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. ఈ ల్యాండ్ పోర్ట్ పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ లతో భూమార్గం ద్వారా వాణిజ్యం నిర్వహించడానికి భారత్ కున్న ఏకైక పోర్టు. అధికారిక గణాంకాలను పరిశీలిస్తే, 2023-24 సంవత్సరంలో, అటారీ నుంచి దాదాపు రూ.3,886 కోట్ల విలువైన ట్రేడ్ జరిగింది. అలాగే, దీని ద్వారా 71, 563 మంది రెండు దేశాల మధ్య సరిహద్దు దాటారు. ఈ సంఖ్య 2017-18 సంవత్సరంలో ఎక్కువగా ఉంది. ఆ కాలంలో, దాదాపు రూ.4,148 కోట్ల విలువైన వ్యాపారం జరిగింది. 80,314 మంది ఈ మార్గాన్ని ఉపయోగించి సరిహద్దు దాటారు. తాజాగా రెండు ప్రభుత్వాల నిర్ణయాల కారణంగా, వస్తువుల, ప్రజల రాకపోకలు రెండూ ఆగిపోతాయి. మరి అఫ్గానిస్తాన్ నుంచి వచ్చే వస్తువుల పరిస్థితి ఏంటి, వాటిని వేరే విధంగా భారత దేశానికి తీసుకువస్తారా అన్నదాని పై ఇంకా అనిశ్చితి ఉంది. 2021 సంవత్సరంలో, అఫ్గానిస్తాన్‌లో తాలిబాన్లు అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అంతకు ముందే, భారత్, అఫ్గానిస్తాన్‌ల మధ్య వాణిజ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా వాయుమార్గం ద్వారా వస్తువుల తరలింపు మొదలైంది. భారతదేశం, అఫ్గానిస్తాన్ మధ్య వాణిజ్యం కొనసాగు తోందని 2023 లో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. ఇరాన్‌లో ఉన్న చాబహార్ ఓడరేవు కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. పహల్గాం దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ప్రభావం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవడానికి, పంజాబ్ కు చెందిన కొంతమంది వ్యాపారవేత్తలు సముద్ర మార్గం ద్వారా వాణిజ్యాన్ని పెంచాలి అని అన్నారు. బాదిష్ జిందాల్ లూథియానాకు చెందిన వరల్డ్ ఎమ్ఎస్ఎమ్ఈ ఫోరం అధ్యక్షుడు. ఆయన చెప్పినదాని ప్రకారం, భారతదేశపు ఎగుమతులు ఎక్కువగా సముద్ర మార్గం గుండానే పాకిస్తాన్‌కు చేరుకుంటాయి, అటారీ చెక్ పోస్ట్ ద్వారా కాదు. భారతదేశం అఫ్గానిస్తాన్ నుంచి దిగుమతి చేసుకునే డ్రై ఫ్రూట్స్ ఇక పై అటారీ చెక్ పోస్ట్ ద్వారా రాకపోవచ్చు. మనం వాటి కోసం ఇక పై ఎక్కువ ధర చెల్లించాల్సి రావచ్చు. కానీ తీవ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి ప్రభుత్వం పాకిస్తాన్ పై ఒత్తిడి తీసుకురావాలని మేం కోరుకుంటున్నాం అని జిందాల్ అన్నారు. రాజ్ దీప్ ఉప్పల్ భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) అమృత్‌సర్ జోన్ మాజీ అధ్యక్షులు. భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి మేం కట్టుబడి ఉన్నాం. ఏదేమైనా, 2019 నుంచి, అక్కడి నుంచి (అటారీ) భారతదేశం, పాకిస్తాన్ మధ్య వాణిజ్యం పెద్దగా జరగడం లేదు. భారతదేశానికి చేరుతున్నది అఫ్గానిస్తాన్ నుంచి వచ్చే వస్తువులే. అవి పాకిస్తాన్ ద్వారా వస్తున్నాయి అని ఆయన అన్నారు. అఫ్గానిస్తాన్, మధ్య ఆసియా దేశాలతో సముద్ర మార్గాల ద్వారా వాణిజ్యాన్ని పెంచుకోవాలన్నది నా సూచన అని ఆయన అన్నారు. గణాంకాలు ఏం చెబుతున్నాయి?.

ఈ సంవత్సరం భారత ప్రభుత్వ అధికారిక డేటాను పరిశీలిస్తే, ఈ సంవత్సరం ఇప్పటి వరకు భారత్ రూ. 3,833 కోట్లకు పైగా విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. పాకిస్తాన్ నుంచి ఏ వస్తువునూ దిగుమతి చేసుకోలేదు. ఈ డేటా ప్రకారం, మందులు, పంచదార, ఆటో మొబైల్ విడిభాగాలు వంటి వాటిని భారత్ ఎగుమతి చేస్తుంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం రూ.10,096 కోట్ల విలువైన వస్తువులను పాకిస్తాన్‌కు ఎగుమతి చేయగా, రూ.25 కోట్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. 2018-19, 2020-21 మధ్య వాణిజ్యంలో స్థిరమైన క్షీణత తర్వాత, గత కొన్ని సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగింది.

అయినప్పటికీ, ఇప్పుడు అఫ్గానిస్తాన్ కాకుండా, దక్షిణాసియా లోని మిగతా దేశాలతో పోల్చితే భారత్‌తో అతి తక్కువ వాణిజ్య సంబంధాలున్న దేశం ఏదైనా ఉందా అంటే అది పాకిస్తానే. ఫిబ్రవరి 2024 లో, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు. ఆగస్టు 2019 లో, భారతదేశంతో ద్వైపాక్షిక సంబంధాలను తగ్గించడానికి పాకిస్తాన్ అనేక చర్యలు తీసుకుంది. వీటిలో ఒకటి భారతదేశంతో వాణిజ్యాన్ని నిలిపివేయడం. అయితే, తరువాత భారత్ నుంచి మెడికల్ ప్రోడక్ట్స్ మాత్రమే దిగుమతి చేసుకోవడానికి అనుమతించింది పాకిస్తాన్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అని తెలిపారు. ఎటువంటి నిర్దిష్ట మార్గాన్ని ప్రస్తావించనప్పటికీ, సాధారణంగా అటారీ-వాఘా సరిహద్దు, కరాచీ ఓడరేవు, భారతదేశం, పాకిస్తాన్ మధ్య రెండు ప్రధాన వాణిజ్య మార్గాలు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడం పాకిస్తాన్ ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. నిపుణులు ఏం చెబుతున్నారు?. అనిల్ కుమార్ బాబా ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్. ఆయన

భారతదేశం నుంచి పాకిస్తాన్ చాలా తక్కువ వస్తువులను కొనుగోలు చేసేది. అటారీ నుంచి పాకిస్తాన్‌కు వెళ్లే వస్తువులు ఎక్కువగా కూరగాయలు, పండ్లు, బట్టలు మొదలైనవి. వాటి ధర ఎక్కువగా ఉండేది కాదు. మేం కొన్నిసార్లు వారి నుంచి రాళ్ళు, సిమెంట్ కొనేవాళ్ళం అని ఆయన అన్నారు. ఒకప్పుడు మందులు, అధిక విలువైన వస్తువుల రవాణా సముద్ర మార్గం ద్వారా జరిగేది. చాలా వస్తువులు భారత్ నుంచి దుబాయ్‌కి, అక్కడి నుంచి పాకిస్తాన్‌కు వెళ్లేవి. అటారీ కాకుండా ఇతర మార్గాలు తెరిచి ఉండే అవకాశం ఉందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే వాటి అవసరం భారత్ కంటే పాకిస్తాన్‌కే ఎక్కువ అని ఆయన అంటున్నారు.

అటారీ మూసివేత ప్రభావం ముఖ్యంగా పాకిస్తాన్ లోని సాధారణ పౌరుల పై పడుతుంది. సాధారణంగా, భారత్, పాకిస్తాన్ మధ్య నేరుగా విమానాలు లేనప్పుడు, వేలమంది ప్రజలు కాలినడకన అటారీ నుంచి సరిహద్దు దాటేవారు. ఆ చెక్ పోస్ట్ మూసివేయడం అంటే వస్తువులు, ప్రజలు ఒకరి దేశానికి ఒకరు వెళ్లడం ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. ఎక్కువ టైమ్ కూడా పడుతుంది. అధికారిక మార్గాలలో అడ్డంకుల కారణంగా, భారత్, పాకిస్తాన్ మధ్య అంచనా వేసిన రూ. 85,000 కోట్ల విలువైన వాణిజ్యం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఇ) లేదా సింగపూర్ ఎయిర్ లైన్స్ ద్వారా తిరిగి ఎగుమతి చేస్తున్నారు. పాకిస్తాన్ ఈ మార్గం ద్వారా భారతదేశం నుంచి అనేక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటుందని చెబుతారు. మరో వైపు, భారతదేశం పాకిస్తాన్ నుంచి హిమాలయన్ పింక్ సాల్ట్, ఖర్జూరం, ఆప్రికాట్లు, బాదంలను కూడా దిగుమతి చేసుకుంటోంది. ఇవి మూడో దేశం ద్వారా ఇక్కడికి వస్తాయి. సరిహద్దు మూసివేయడం వల్ల అధికారిక వాణిజ్యం ఆగిపోతుంది, కానీ డిమాండ్ ఆగదు అని అనిల్ కుమార్ బాబా చెప్పారు.

# పాక్‌ను ఏకాకి చేయాలి

**- పుస్తకావిష్కరణ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**




అమరావతి పెన్ సత్తా : ప్రపంచ దేశాల్లో పాకిస్తాన్‌ను ఏకాకి చేయాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రచించిన రాజకీయ, సామాజిక రచనల సంకలనం సత్యకాలమ్-2 పుస్తకావిష్కరణ కార్యక్రమం విజయవాడ వెన్యూ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. తొలి కాపీని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు అందించారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 22 న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదుల దాడికి దీటైన జవాబివ్వాలని ప్రజల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని, తప్పని సరిగా పాకిస్తాన్ ఊహించని విధంగా సమాధానం చెప్తామన్నారు. సైనికుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. పర్యాటకుల మృతికి కారణమైన పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని కిషన్ రెడ్డి హెచ్చరించారు. దేశాన్ని ఎంతో దార్శనికతతో నిబద్ధతో ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఆరేళ్లపాటు సమకాలీన పరిస్థితులపై వ్యాసాలు రాసిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఆయన అభినందించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సమర్ధవంతమైన పాలనకు ప్రధాని మోదీ ప్రతీక అని అన్నారు. ఎన్ని సమస్యలొచ్చినా ఎదుర్కొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సమర్ధ నాయకత్వం ప్రజారంజక పాలనను అందిస్తోందని, గత ప్రభుత్వం మద్యం అక్రమాలకు పాల్పడిందన్నారు. రాష్ట్ర వికాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని పల్లా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పత్రికల్లోని ఎడిటోరియల్ వ్యాసాలను చదవాలని, యువ రాజకీయ నేతలు, యువ రచయితలకు ఎడిటోరియల్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. కాశ్మీర్‌లో ఉగ్ర దాడి, ప్రస్తుత పరిస్థితిపై గజల్ శ్రీనివాస్ ఆలపించారు. సత్యకాలమ్-2 రచయిత, మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను 2019 నుంచి 2024 వరకు అనేక వ్యాసాలు రాశానని, దేశ సమగ్ర ప్రగతి కోసం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోడీ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టారంటూ వాటిని వివరించారు. వైసిపి ప్రభుత్వం మద్యం పాలసీ వల్ల రాష్ట్రంలో న్యూరో కేసులు పెరిగాయన్నారు. సభానంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని శాలువాలతో సన్మానించారు.

# పాక్ పౌరులకు డెడ్ లైన్ ముగిసింది


మొదటి పేజీ తరువాయి భాగం.... దీని కోసం ఇటీవల తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారిని అరెస్ట్ చేసే అవకాశం కల్పించారు. అనంతరం విచారణ చేపట్టి గరిష్ఠంగా మూడేళ్ల పాటు జైలు శిక్ష లేదా రూ.3 లక్షల జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, పర్యాటక, విద్యార్థి సహా 12 విభాగాల్లో వీసాలు పొంది భారత్ కు వచ్చి ఉన్నవారు ఆదివారం నాటికి పాకిస్తాన్ తిరిగి వెళ్లిపోవాలని కేంద్రం ఇటీవలె స్పష్టం చేసింది. ఏప్రిల్ 4 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్-2025 ప్రకారం గడువు ముగిసిన తర్వాత కూడా భారత్ లోనే ఉండటం, వీసా నిబంధనలు ఉల్లంఘించడం, నిషేధిత ప్రాంతాలను సందర్శించడం వంటి సందర్భాల్లో మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 లక్షల వరకు జరిమానా విధించే అధికారం ఉంటుంది. కేంద్రం ఇచ్చిన ఆదేశాలతో ఇప్పటికే చాలా మంది పాక్ దేశస్థులు తమ దేశానికి వెళ్లిపోయారు. కానీ కొందరు ఇంకా భారత్ లోనే ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమం లోనే తాజాగా కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. మరో వైపు దేశం లోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న పాక్ దేశస్థులను గుర్తించి వెంటనే వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఇటీవలే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి చెప్పారు. దీంతో ఆయా రాష్ట్రాలు తమ రాష్ట్రంలో ఉన్న పాక్ పౌరులను గుర్తించి, వారిని తమ దేశానికి తిరిగి వెళ్లిపోవాలని సూచించాయి. ఈ క్రమం లోనే అనేక మంది పాక్ వాసులు అట్టారీ-వాఘా సరిహద్దు గుండా వారి దేశానికి వెళ్లిపోయారు. గత 3 రోజుల్లో అట్టారీ-వాఘా సరిహద్దు ద్వారా 509 మంది దేశం దాటినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరో వైపు పాకిస్తాన్‌లో ఉన్న 745 మంది భారతీయులు తిరిగి స్వదేశానికి చేరుకున్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో మరో ఉగ్రదాడి



జమ్మూ కశ్మీర్: కుప్వారా జిల్లాలో 45 ఏళ్ల సామాజిక కార్యకర్త రసూల్ మాగ్రే పై ఆయన ఇంట్లోనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి తమ పంజా విసిరారు. ఇటీవల పహల్గామ్?లో జరిగిన దాడి మరువక ముందే, కుప్వారా జిల్లాలో ఒక సామాజిక కార్యకర్త పై కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, కుప్వారా జిల్లాలో 45 ఏళ్ల సామాజిక కార్యకర్త రసూల్ మాగ్రే పై ఆయన ఇంట్లోనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రసూల్ మాగ్రేను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందు తున్నారు. రసూల్ మాగ్రే పై దాడికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ కాల్పుల ఘటన పై సమాచారం అందుకున్న వెంటనే భద్రతా దళాలు అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికల పై నిఘా వర్గాల నుండి అందిన సమాచారం మేరకు భద్రతా దళాలు సంయుక్తంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా బండి పోరాలో నిర్వహించిన తనిఖీల్లో పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా తో సంబంధం ఉన్న ముగ్గురు ఉగ్రవాద సహచరులను అరెస్టు చేశారు. వీరి నుండి ఆయుధాలు, మందు గుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడులు పెరిగాయి. పహల్గామ్?లో జరిగిన ఘోరమైన దాడిలో 26 మంది మరణించారు. 2019 లో 40 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది మరణించిన పుల్వామా బాంబు దాడి తర్వాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన అత్యంత తీవ్రమైన ఉగ్రదాడులలో పహల్గామ్ దాడి ఒకటిగా పరిగణించ బడుతోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఈ ప్రాంతంలో చోటు చేసుకున్న పెద్ద దాడులలో ఇది ఒకటి. తాజాగా కుప్వారాలో సామాజిక కార్యకర్త పై జరిగిన దాడి, బండిపోరాలో ఉగ్రవాద సహచరుల అరెస్టులు జమ్మూ కశ్మీర్‌లో భద్రతా పరిస్థితి పై ఆందోళనలను పెంచుతున్నాయి. శాంతి భద్రతల పరి రక్షణకు భద్రతా దళాలు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నాయి.

# పీఏ ని విధుల నుంచి తొలగించిన ఎమ్మెల్యే



కడప పెన్ సత్తా : కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పీఏ వాహిద్ పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఎమ్మెల్యే మాధవి రెడ్డి తో పాటు ఆమె భర్త, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి స్పందించారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పీఏ వాహిద్ పై తీవ్ర ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అతడిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ప్రకటించారు. వాహిద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్యే మాధవి రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే పీఏ వాహిద్ పై ఆరోపణలు రావడంతో వారు వెంటనే స్పందించారు. ఉద్యోగం పేరుతో ఒంటరి మహిళను మోసం చేసి కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి పిఏ వాహిద్ రెండవ వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఉద్యోగంతో పాటు నగదు ఇస్తానని నమ్మించి వివాహం చేసుకున్నాడు. ఇలా మరో ముగ్గురు అమ్మాయిలను ఎమ్మెల్యే పీఏ ట్రాప్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఓ బాధితురాలి సోదరుడు తమకు న్యాయం చేయాలని వాహిద్ ను కోరాడు. ఈ నేపథ్యంలో అతడు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన సోదరుడి పై దాడి చేశాడంటూ బాధితురాలు ఆరోపించింది. దీంతో ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లినా, తమకు న్యాయం జరగలేదని సదరు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. దాంతో వారు ఎమ్మెల్యే మాధవి రెడ్డి నివాసానికి బాధితులు వెళ్లారు. ఆ క్రమంలో వాహిద్ వల్ల తమంతా బాధితులుగా మారామని ఎమ్మెల్యే ఎదుట సదరు మహిళలు గోడు వెళ్లబోసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవీ రెడ్డితో పాటు ఆమె భర్త టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి పై అవిధంగా స్పందించారు. మరోవైపు ఎమ్మెల్యే కార్యాలయంలో తనను చెల్లిగా వాహిద్ పరిచయం చేశాడని సదరు మహిళ వివరించింది.

# రక్షణమంత్రితో సిడిఎస్ భేటీ



న్యూఢిల్లీ : భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆదివారం కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతా దళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి చర్చించినట్లు తెలిసింది. మరోవైపు బిఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌధరీ కూడా నార్త్ బ్లాక్‌కు చేరుకున్నారు. ఈ వరుస భేటీలకు ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల పై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమిస్తోందని సంబంధిత అధికారులు తెలిపారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘిస్తోందని, నియంత్రణ రేఖ వెంట దాడులకు పాల్పడుతోందని, పాక్ చర్యలను భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోందని కూడా కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీ, సైన్యానికి ఇచ్చిన సెలవులు రద్దు చేసి, వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అటు జమ్మూ కశ్మీర్ లోనూ భారీగా సైన్యాన్ని మోహరించారు.

## పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తున్నాం



వాషింగ్టన్ : జమ్ముకాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి ఘటనను ఖండిస్తున్నట్లు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) డైరెక్టర్ కాష్ పటేల్ ఆదివారం ప్రకటించారు. ఉగ్రవాదం పై పోరాటంలో భారత ప్రభుత్వానికి నిరంతరం మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ దాడి దుష్టశక్తులైన ఉగ్రదాదుల నుండి ప్రపంచం ఎదుర్కొంటున్న ముప్పుకి చిహ్నమని అన్నారు. ఉగ్రదాడి బాధితులందరికి ఎఫ్‌బిఐ సంతాపాన్ని తెలుపోందని ఎక్స్‌లో పేర్కొన్నారు. భారత ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు.

# వీరరాఘవ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన సి.ఎం రమేష్ దంపతులు

**తమిళనాడు:** తమిళనాడులో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరువల్లూరు వీర రాఘవస్వామి ని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ సతీమణి శ్రీదేవి తో కలిసి దర్శించుకున్నారు. సందర్భంగా వీరు స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించే అభిషేక పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఉన్నా పరమ పవిత్రంగా భావించే కృతపనాసిని చెరువును సందర్శించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారులు, సిబ్బంది రమేష్ దంపతులు ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ ఆలయం విశిష్టతల గురించి అర్చకులతో పలు విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పెరుమాళ్ వీర రాఘవ స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు స్వామి వారి కృపతో దేశంలో ప్రజల ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.









# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చింతకాయల

**పరవాడ పెన్ సత్తా ఏప్రిల్ 27:** మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని రూ.20 వేలకు పెంచి ఇవ్వటం పట్ల మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు అని. మండలం లోని ముత్యాలమ్మపాలెం పంచాయతీలో మత్స్యకారులు సీఎం చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టు కోవడం గంగపుత్రుల కుటుంభాల్లో ఆనందం వెల్లువిరిసిందని రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, ఏపి పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షుడు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు, చింతకాయల సుజాత ముత్యాలు అన్నారు. పెంచిన భృతి మొత్తాన్ని శనివారం లబ్దిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుందన్నారు. ఒక్కో కురుంభానికి రూ.20 వేలు చొప్పున 1,28,178 కుటుంబాలకు రూ.258 కోట్లు మత్స్యకారులకు లబ్ది చేకూరనుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, వీరిరువూరు రాష్టాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి ప్రజలకు అందిస్తూ రాష్టాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, ఎంపీటీసీలు మైలపల్లి అప్పన్న, అర్జిల్లి దేవిరవి, మత్స్యకార నాయకులు, సూరాడ ముత్యాలరావు, కొవిరి పెద్ద ముత్యాలు, అర్జిల్లి కృష్ణ, ఒలిశెట్టి తాతారావు, ఒలిశెట్టి అప్పలరాజు, కంబాల గురువోజి, ఒలిశెట్టి జోగిరాజు, చింతకాయల ముత్యాల నాయుడు, అర్జిల్లి అప్పారావు, (చిరంజీవి) అర్జిల్లి అప్పలరాజు, చింతకాయల దేముడు, తదితరులు పాల్గొన్నారు.





# మత్స్యకారుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం సవిత

**- చేపల వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం రెట్టింపు పై మంత్రి హర్షం**

**- చేపల ఎగుమతుల్లో మనమే టాప్ మంత్రి సవిత**



**అమరావతి పెన్ సత్తా :** చేపల వేట నిషేధ సయమంలో ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ, మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు నాయుడు నెరవేర్చారని, మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆది నుంచి టీడీపీ హయాం లోనే మత్స్యకారులకు మేలు జరుగుతోందన్నారు. గతంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించే విధానం మొదలు పెట్టింది చంద్రబాబే అన్నారు. మత్స్యకారుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు చేపల వేట నిషేధ సయమంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేలను రెట్టింపు చేస్తూ రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రూ.259 కోట్లను అందజేయడం పై ఆమె హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ హయాం లోనే మత్స్యకారులకు లబ్ధి, చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత గుర్తు చేశారు. 2014 లో తొలిసారిగా మత్స్యకారులకు ఆర్థియం అందించారన్నారు. 2014-19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం ఆనాటి చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రూ.788 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆ నిధులతో పాటు వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా అందజేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తు మత్స్యకారులు చేపల వేట సమయంలో ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. చేపల వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్ పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల అభివృద్ధికి ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి పై చిన్నచూపు చూసిందన్నారు. ఫిష్ ఆంధ్ర అంటూ రూ.300 కోట్లు ఖర్చు చేసినా, ఒక్క మత్స్యకారుని కుటుంబానికి కూడా ఎటువంటి మేలు జరగలేదని మంత్రి సవిత మండిపడ్డారు. దేశంలో చేపల ఎగుమతుల్లో మనమే టాప్ అన్నారు. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రమే ముందు వరుసలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఏపీ నుంచే ఉంటోందన్నారు. మత్స్య సంపద ఎగుమతుల్లో 32 శాతం ఏపీ నుంచే జరుగుతోందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు పిల్లల మెదడు చురుగ్గా పనిచేస్తుందని మంత్రి సవిత తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ ) కార్యక్రమం నిర్వహణ

**- నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 27 :** ఈ నెల 28 వ తేదీన సోమవారం నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావా లని సూచించారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడ యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించగలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆ ప్రకటనలో కోరారు.




# గ్రంథాలయములో చదవడం మాకిష్టం కార్యక్రమం

**అచ్యుతాపురం పెన్ సత్తా ఏప్రిల్ 27:** అచ్యుతాపురం శాఖ గ్రంథాలయములో చదవడం మాకిష్టం అను కార్యక్రమాన్ని ఆదివారం లైబ్రేరియన్ డి కోటేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు తెలుగు కథలు చదివి వినిపించటం జరిగినది. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ మాట్లాడుతూ 28-4-2025 నుండి 6-6-2025 వరకు విజ్ఞాన వేసవి శిబిరాలు ప్రారంభం అవుతున్నాయి కావున వివిధ స్కూల నుండి విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొవాలని లైబ్రేరియన్ పిలుపునిచ్చారు. వచ్చిన పిల్లలచే వివిధ రకములైన గేమ్స్, వ్యాస రచనలు, డిబేట్ లు నిర్వహించడం జరుగుతుంది అని అంతే కాకుండా స్టోరీ స్పెల్లింగ్, స్టోరీ రైటింగ్ కూడా నిర్వహించబడును తెలియజేసారు. ఇందుకు గాను రిసోర్స్ పర్సన్ ని నియమించి వారిచే ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని లైబ్రేరియన్ కోటేశ్వరరావు వివరించారు. అంతే కాకుండా జూన్6-6-2025 చివరి రోజున ఇచ్చట బాగా చదివిన విద్యార్థులకు మంచి మెరిట్ పొందిన వారికి తగిన బహుమతులు కూడా ఇవ్వబడును అని లైబ్రేరియన్ కోటేశ్వరరావు తెలియజేసారు.



# గిరిజన యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- కళ్యాణదుర్గం నియోజకవర్గం లో దళిత గిరిజనులకు రక్షణ కరువు**

**- దళిత గిరిజన సంఘ నాయకులు ఆవేదన**

**కళ్యాణదుర్గం పెన్ సత్తా ఏప్రిల్ 27:** కళ్యాణదుర్గం మండలం లోని పాలవాయి తాండ గ్రామానికి చెందిన జగదీష్ నాయక్ పై అదే గ్రామానికి చెందిన బోయ అంజి ఇనుప వస్తువుతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన జగదీష్ నాయక్ ను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దళిత, గిరిజన సంఘాల నాయకులు పరామర్శించడం జరిగింది. జగదీష్ నాయక్ ని కులం పేరుతో ఇష్టాను రాజ్యాంగ దూషించి, ఆయన కుటుంబ సభ్యుల్ని హింసించడం చాలా దారుణమని, ఇప్పటి కైనా పోలీసులు ఇటువంటి వారి పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి, నిందితుని కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘాల నాయకులు తిప్పే స్వామి నాయక్, ఆర్కే రాజు, సాకే గురుమూర్తి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమం చేపడతావని వారు హెచ్చరించారు.



# ఉగ్ర దాడులను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**పరవాడ పెన్ సత్తా ఏప్రిల్ 27:** జమ్ము కాశ్మీర్లో లో ఉగ్రవాద దాడులను నిరసిస్తూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల్ని మట్టు పెట్టాలని డిమాండ్ చేశారు. అమాయక పర్యాటక ప్రజలను అత్యంత కిరాతకంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద గుంపులను మట్టు పెట్టి ఇటువంటి దుశ్చర్యలకు మరోసారి పాల్పడకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని గనిశెట్టి అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన 28 మందికి ప్రగాఢ సంతాపాన్ని సిఐటియు తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాల్ని ఆదుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి సన్యాసి నాయుడు, కన్నూరు నాయుడు, బి శ్రీను, లచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన నూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండగ మహోత్సవం

**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 27:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లిలో గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర పండగ మహోత్సవాల్లో ఆదివారం తో ఘనంగా ముగిసాయి. ఆదివారం నెల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చుట్టు పక్కల నుండి పట్టణ గ్రామీణ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో వంటలు వండు కొని అమ్మవారికి మోక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి, ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్,దాడి రవికుమార్, పోలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి నాయకులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.











# నూకంభిక అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 27:** తాకాశి వీధి లో సుమారుగా, 2016,సం చరిత్ర కల్గిన, పుట్టలో స్వయంభుగా వెలసిన నూకంభిక అమ్మవారు అమావాస్య సందర్భంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామ్కి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి, అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాసి రాజేష్, ఆలయ వేవస్థాపక, ధర్మకర్త , తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్, తాకాశి వీధి పంచాయతీ పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యుల, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వర రావు, బోయిన వరహాలు తాడి రామకృష్ణ, గంగుపోవు మహేష్ దోర, తాకాశి సత్యం దోర, తాకాశి నాగేష్, తాకాశి విశ్వేశ్వరావ్,అదట రమణ బాబు, పలక చంటి, దొండ రామారావు,తాకాశి కిషోర్, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండి కన్నా, పల్లెల సురేష్, బలి రెడ్డి సత్య, చింతల నవీన్,బుర్ర అశోక్, బుగత అశోక్, తాకాశి వీధి ప్రజలు, పాల్గొన్నారు.





# గండేపల్లి ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం

**- చైర్మన్ గా గుర్రాల శేఖర్, సెక్రటరీగా కొమ్ముకూరి శ్రీను ఏకగ్రీవ ఎన్నిక**

**- అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, పెన్ సత్తా, ఏప్రిల్ 27:** గండేపల్లి ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం జరిగాయి. 9 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో చైర్మన్ గా గుర్రాల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ముకూరి శ్రీను లను ఎన్నుకున్నారు. అనంతరం వీరంతా గండేపల్లి క్లస్టర్ ఇంచార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలమాటి కాశి ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏకగ్రీవంగా ఎన్నికైన గండేపల్లి ఫిషర్మెన్ సొసైటీ చైర్మన్ గుర్రాల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ముకూరి శ్రీను, సభ్యులుగా కోడెల్లి గంగరాజు, దొడ్డి భూషణం, గంధం వెంకటేశులు, గుర్రం సుందర్రావు, ముప్పిడి శాంతారావు, బొట్ట అభిమన్యుడు, ధార చందర్రావులను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చైర్మన్ గుర్రాల శేఖర్ మాట్లాడుతూ గండేపల్లి పెసరమెన్స్ సొసైటీ మరింత అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యే నెహ్రూ సహకారంతో ముందుకు తీసుకెళ్తానని ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను, మత్స్యకారులకు అందించే ఆదరణ పథకాలను తీసుకొస్తానని అన్నారు. కార్యక్రమంలో దారా కాటయ్య, బొట్ట చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





# గుంటూరు నగర మేయర్ పదవికి నామినేషన్ల ప్రక్రియ మొదలు

**- కూటమి అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన కోవెలమూడి రవీంద్ర.**

**గుంటూరు పెన్ సత్తా ఏప్రిల్ 27:** జరగబోయే గుంటూరు మేయర్ ఎన్నికలకు కూటమి అభ్యర్థిగా కోవెలమూడి నాని ని అధిష్టానం నిర్ణయించింది. గుంటూరు నగర అభివృద్ధి జరగాలనే కేవలం కూటమి వల్లనే సాధ్యం జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా అన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ పరిపాలన చూసి నగర ప్రజలంతా అభివృద్ధి కోరుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం లక్ష్యమే అభివృద్ధి అన్నారు. రేపు జరిగే మేయర్ ఎన్నిక లాంఛనప్రాయమే నని, కోవెలమూడి నానీ మేయర్ పీఠం అధిరోహిస్తారన్నారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు మేయర్ ఎన్నికలకు కూటమి అభ్యర్థి గా కోవెలమూడి నాని తో నామినేషన్ దాఖలు చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుంటుపడిన నగర అభివృద్ధిని నానీ ముందుకు తీసుకెళ్తారన్నారు. ఈ సందర్భంగా మాదవి కోవెలమూడి రవీంద్ర కు శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేసానన్నారు. నా పై నేతలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నగర అభివృద్ధి కుంటుపడిందిని, నగర అభివృద్ధి కి కార్పోరేటర్లు అందరూ సహకరించి నన్ను గెలిపించండి అని విజ్ఞప్తి చేసారు.



# 45 ఏళ్లు దాటిన మహిళా వర్కింగ్ జర్నలిస్టులకూ పెన్షన్ పథకం వర్తింపు

**- ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు**

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 27:** ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి 60 ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టులకు అందించే పెన్షన్ పథకం, ఇపుడు 45 నిండిన మహిళా జర్నలిస్టులకు కూడా వర్తింప చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, అర్హులైన మహిళా జర్నలిస్టులు పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చునని ఉపకార్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, జర్నలిస్టులతో పాటు, మహిళా జర్నలిస్టులకు కూడా చేయూత అందించాలనే సంకల్పంతో మహిళలకు కూడా పెన్షన్ పథకాన్ని వర్తింప చేస్తున్నామన్నారు. 45 దాటిన వర్కింగ్ జర్నలిస్టులుకు తమవంతుగా నెలకి రూ.4 వేలు పెన్షన్ అందించ నున్నామన్నారు. దానికోసం అర్హులైన మహిళా జర్నలిస్టులు వారి యొక్క వివరాలను విశాఖ లోని ఆరిలోవ, టిఐసీ పాయింట్ దగ్గర్లోని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. మహిళా జర్నలిస్టులు ఖచ్చితంగా మీడియాలో పనిచేస్తూ ఉండాలని, వారి వయస్సుని తెలియజేసే గుర్తింపు కార్డును, జర్నలిస్టుగా ఏ సంస్థలో పనిచేస్తున్నారో సదరు సంస్థయొక్క గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, కుటుంబ సభ్యులకు చెందిన ఆధార్ కార్డులు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ట్రస్టు కార్యాలయంలో సంబంధిత దరఖాస్తును నింపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. దరఖాస్తులు వచ్చిన తరువాత కమిటీ వాటిని పరిశీలించి పథకానికి ఎంపిక చేస్తుందన్నారు. మీడియాలో జర్నలిస్టులతో పాటు మహిళలు కూడా విశేషంగా రాణిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి ఈ పథకం ప్రవేశ పెట్టినట్టు ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. బాహ్య ప్రపంచంలో ఎప్పుడు ఎక్కడ ఏం జరిగినా దానిని క్షణాల్లో ప్రజలకు సమాచారం చేరవేసది ఒక్క జర్నలిస్టులు మాత్రమేనని, వారు పనిచేయకపోతే సమాజంలో ఏం జరుగుతోందో ఎవరికీ ఏమీ తెలియదన్నారు. జర్నలిస్టులు, మీడియా పాత్ర చాలా విలువైనదని, వారు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. సొసైటీలో నాల్గవ మూలస్థంబంగా వున్న జర్నలిస్టులకు తమవంతు సహకారం అందించే అవకాశం రావడం తన అదృష్టంగా బావిస్తున్నట్టు చెప్పారు. విశాఖ జిల్లాతో పాటు రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు, ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రజల కోసం అహర్నిసలు పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులను ప్రోత్సహించడానికి పలు సంస్థలు, కంపెనీలు, ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకి రావాలని ఆయన కోరారు. అన్ని విషయాలను, ప్రత్యేకంగా వార్తలు ఏరికోరి ప్రజలకు నిరంతరం అందించే జర్నలిస్టులను చేయూత అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైనా ఉందనే విషయన్నా గుర్తించాలన్నారు. మీడియా అన్నా, అందులో పనిచేసే జర్నలిస్టులన్నా తనకు అమితమైన గౌరవమని, వారికోసం తాను ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచే చేపట్టే కార్యక్రమాల్లో అగ్రభాగం ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాల పర్యవేక్షణ, దరఖాస్తుల పరిశీలనకు ప్రధాన సలహాదారుగా వెల్లం వీరాభి మన్యుడు(ఎవర్ గ్రీన్ స్టార్స్ 7989583068), కమిటి అధ్యక్షుడిగా పి.బాలభాను (బాలు 9490280270, 9390280270), కార్యదర్శిగా అర్జునకుమార్ (కెటివి 8555054934)లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ట్రస్టు ప్రతినిధులుగా సుధీర్, నాగు, అరుణ లు ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటారని డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. మహిళా వర్కింగ్ జర్నలిస్టులకు కోసం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పెన్షన్ పథకాన్ని విశాఖ మీడియాలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు సంపూర్ణ సంక్షేమమే లక్ష్యంగా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు వివరించారు.




# ఉగ్ర దాడుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

**విజయనగరం పెన్ సత్తా ఏప్రిల్ 27:** దేశంలో ఉగ్రవాదులు కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం ప్రాంతంలో దాడులకు తెగబడి, భారతీయుల పై కాల్పులకు పాల్పడడంతో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాలతో అప్రమత్తమై, జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో ఆకస్మికంగా వాహన తనిఖీలు, లాడ్జిలు, హెరీటల్స్, పబ్లిక్ ప్రాంతాల్లోను తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో దాడులకు తెగబడిన నేపథ్యంలో రాష్ట్ర డిజిపి ఆదేశాలతో అప్రమత్తమై, జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా వాహనాలు, లాడ్జిలు, హెరీటల్స్, పబ్లిక్ ప్రాంతాలు, బస్టాండులు, రైల్వే స్టేషన్లులో తనిఖీలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 26 న ఏక కాలంలో తనిఖీలు ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి, రైల్వే స్టేషన్లు, బస్టాండులు, ప్రధాన జంక్షన్లు వద్ద ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, అనుమానితుల బ్యాగులను తనిఖీ చేసామన్నారు. పోలీసు శాఖకు చెందిన స్నిఫర్ డాగ్స్, బాంబ్ డిస్పోజల్ బృందాలు ముఖ్య కూడళ్ళు, రైల్వే స్టేషన్లు, బస్టాండుల వద్ద బాంబ్లను గుర్తించే ప్రత్యేకమైన ఇక్విప్మెంట్ తో తనిఖీలు చేపట్టారు. జిల్లాలోకి ప్రవేశించి ప్రధాన మార్గాలు, సరిహద్దు జిల్లాలకు వెళ్ళే ముగింపు ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల వద్ద పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టి, 615 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు లాడ్జిలు, హెరీటల్స్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, బస చేసే వ్యక్తులు ఎందుకు వచ్చింది, ఏ పని మీద వచ్చింది తెలుసుకొని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించి, అనుమానితుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ డివైజ్లతో తనిఖీ చేసి, వారి నేరచరిత్రను పరిశీలించారు. తనిఖీల్లో 13 మంది వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి వివిధ పనుల మీద జిల్లాకు వచ్చి, లాడ్జిల్లో బస చేస్తున్నట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17 ప్రాంతాల్లో ఏంటి సేబిటేజ్ తనికీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, సంబంధిత సిఐలు, ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ బృందాలు, బి.డి.టీం బృందాలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీల నిర్వహణలో పాల్గొన్నారు.








# చంద్రబాబు కి, పవన్ కి పాలాభిషేకం చేసిన ప్రగడ

**అచ్చుతాపురం పెన్ సత్తా ఏప్రిల్ 27:** యలమంచిలి నియోజకవర్గంలో రాష్ట్రం లోనే అతిపెద్ద మృత్యుకార గ్రామమైన పూడిమడక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు హాజరయ్యారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నాగేశ్వరరావు పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మృత్యుకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేట నిషేధం సమయంలో 20 వేల రూపాయల ఆర్థిక భృతి సాయం విడుదల చేసారు అన్నారు. ఈ కార్యక్రమం క్రింద 1,29,178 మృత్యుకార కుటుంబాలకు 259 కోట్ల లబ్ధి చేకూర్చి, నేరుగా మృత్యుకారుల కాతాల్లోకి వేసి పథకాన్ని ప్రారంభించిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడన్నారు. మృత్యుకార గ్రామాలకు గ్రామాలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డాయని అన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, సముద్రంలో వేట నిషేధ సమయంలో మృత్యుకారు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం అందించాలి అని నిర్ణయించారని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మృత్యుకారులకు ఆర్థిక సాయాన్ని 10 వేల నుండి 20 వేలకు పెంచారని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో 300 కోట్లు ఖర్చు పెట్టి, ఒక్క మృత్యుకార కుటుంబం నైనా బాగుపెట్టారా అని ప్రశ్నించారు. 2014 లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వ వేట నిషేధ సమయంలో మృత్యుకార కుటుంబాలకు భృతి ప్రవేశపెట్టిందని, 2014-19 మధ్య మృత్యుకార సంక్షేమం కోసం 788 కోట్లు ఖర్చు పెట్టారని, అంతే కాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు కూడా అదనంగా ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మృత్యుకారలకు నెలలో పించన్లు అందిస్తున్నామని, మృత్యుకారుల చేపల వేట సమయంలో మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లిస్తున్నామని, వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్ పై 9 రూపాయల సబ్సిడీ ఇస్తున్నామని, చేపల ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, రాష్ట్రంలో 55 ముత్యకార గ్రామాలు ఉన్నాయన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మృత్యు సంపదలో 29% మన రాష్ట్రం నుంచే ఎగుమతి అవుతుందని, మృత్యు ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని, చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలని, మనుషుల్లో తెలివితేటలు, పిల్లలు మెదడు చురుకుగా పని చేయాలంటే చేపల తినాలని ప్రగడ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటరావు, యూనిట్ ఇంచార్జ్ ఎరిపిల్లి చిట్టిబాబు, రాంబిల్లి తెలుగు యువత అధ్యక్షులు ఎరిపిల్లి అజయ్, నియోజవర్గ ఐటీడీపీ ఇన్చార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, మాజీ వార్డ్ మెంబర్ ధోని నూకరాజు, చోడిపల్లి అప్పారావు (జపాన్), ఎరిపల్లి కోదండరావు, మేరుగు మహేష్, కొవిరి బంగారయ్య , యజ్జల శ్రీరామ్, చెల్లూరు ఆనంద్, సత్యనారాయణ, ధనరాజ్, చోడిపల్లి మహేష్, ధోని ఎర్రయ్య, ధోనీ, కాసుబాబు, శివ కోదండరావు, కిరణ్, కాశీ తదితరులు పాల్గొన్నారు.







# లక్కవరంలో కొనసాగుతున్న ఇసుక దందా



- శారదా నదిలో జెసిబితో ఇసుక తీసి ట్రాక్టర్లతో రవాణా
- కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు

**చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 27:** మండలంలోని లక్కవరం గ్రామంలో పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక దందా కొనసాగుతుంది. రోడ్లు పాడవుతున్నా, శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్న కొందరు అధికారులు కాసులకు కక్కుర్తి పడుతుండడం వలన ఆ గ్రామంలో ఈ వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. కొందరు అధికారులు అక్కడ ఇసుక వ్యాపారం జరగడం లేదని చెబుతున్నా నిత్యం పట్టణాలకు ఇసుక రవాణా జరుగుతుంది. పెందుర్తి నుండి ఒక వ్యాపారి వచ్చి వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత



అధికారులు ఎందువలన పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలియదం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.





# ఆర్ డి టి స్వచ్ఛంద సేవా సంస్థకు ఎఫ్సిఆర్ఏ ను పునరుద్ధరించండి

**- ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు రేగాటిపల్లి వరద రాజులు**



**ధర్మవరం పెన్ సత్తా ఏప్రిల్ 27:** కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్డిటి లాంటి స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి పేదలకు విద్య ,వైద్యం తో పాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేస్తున్న అభివృద్ధిని ఆపకుండా సహాయ నిధుల ద్వారా (ఎఫ్ సి ఆర్ ఏ) ద్వారా వెంటనే పునరుద్ధరించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రేగాటిపల్లి వరద రాజులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, తెలంగాణలో కూడా ఆర్డిటి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా కార్పొరేట్ వైద్యానికి దీటుగా అన్ని రకాలైన ఉచిత వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. అలాంటి వైద్య సేవలను కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి నిధులు వస్తున్నాయి అన్న నేపంతో వైద్య సేవలను ఆపడం సరికాదన్నారు. ముఖ్యంగా ఆర్డిటి ముఖ్య ఉద్దేశం బడుగు బలహీన వర్గాల విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచటమే అన్నారు. ఇప్పుడు వైద్య సేవలను నిలిపివేయడంతో లక్షలాది నిరుపేద కుటుంబాలు ఖరీదైన వైద్యానికి దూరమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రోగం వచ్చినా కూడా నిరుపేదలు ఆర్డిటి ఆసుపత్రికి వెళ్లి ఖర్చు లేకుండా వైద్యం చేయించు కుంటున్నారు. ఆర్డిటి వైద్య సేవలను ఆపడంతో బడుగు బలహీన వర్గాలతో పాటు, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో వేల కుటుంబాలు ఉపాధిని కోల్పోతాయన్నారు. ఇప్పటి కైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి (ఎఫ్ సి ఆర్ ఏ) ను పునరుద్ధరించాలని వరద రాజులు కోరారు.

# గ్రామాల్లో ముమ్మరంగా జనసేన సభ్యత్వ నమోదులు

**చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 27:** చోడవరం నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్ రాజు ఆధ్వర్యంలో గ్రామాల్లో పార్టీపై అభిమానం ఉన్నవారికి సభ్యత్వం ఇస్తున్నారు. చోడవరం మండలంలోని అంబేరుపురం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పీలా మహేష్ ఇంటింటికి వెళ్లి వీర మహిళలు 51 మందికి సభ్యత్వ నమోదులు చేయించారు.



# టెన్త్ లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

**చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 27:** స్థానిక భాష్యం స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని చోడవరం భాష్యం ప్రిన్సిపల్ కె.సంతోష్ కుమార్ తెలిపారు. పరీక్షలు రాసిన 67 మందిలో 52 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారని, ప్రతి ఒక్క విద్యార్థి 526.2 సరాసరి మార్కులు తెచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. జి.జేడాక్ 588 మార్కులు, సిహెచ్ సత్య ప్రసన్న 586, కె.గిరిధర్ 585, ఎం శాంతి స్వరూపుని 582, ఐ.యశ్వంత్ 581, బి.జస్వంత్ 581 మార్కులు సాధించారని తెలిపారు. కొందరు విద్యార్థులు తెలుగులో 100, హిందీలో 99, ఇంగ్లీష్ 97, గణితం 100, సోషల్ 98 మార్కులు గరిష్టంగా సాధించారని పేర్కొన్నారు.

జ్యోతిరావు పూలే పాఠశాలలో.... చోడవరంలోని కోపరేటివ్ కాలనీలో గల మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 36 విద్యార్థులు టెన్త్ పరీక్షలు వ్రాయిగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. వారిలో 26 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్పులు సాధించగా, గౌతమి 585 మార్కులు, యమున 580 మార్కులు, రోహిణి 574 మార్కులు కైవసం చేసుకున్నారు



# డోలి మోతలు ఆరకట్టడంలో కూటమి ప్రభుత్వ వైఫల్యం

**- చెప్పులు కాదు రోడ్లు కావాలి**

**దేవరాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 27:** నాన్ షేడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసి గిరిజన గ్రామాలకు డోలి మోతలు అరికట్టడంలో ప్రభుత్వ పూర్తిగా వైఫల్యం చేందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. ఆదివారం అయన విలేకర్లు సమావేశంలో మాట్లాడారు. పవన్ కల్యాణ్ అదికారం లోకి వస్తే గిరిజన గ్రామాలు అబివృద్ధి చేందుతాయని గిరిజనులు నమ్మి ఓట్లు వేసారని తెలిపారు. పవన్ కల్యాణ్ అడవి బాట పట్టారని, ఎజెన్సి పర్యటన సందర్భంగా వచ్చి వెళ్ళిన తరువాత గిరిజనులు పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టు కున్నారని తెలిపారు. గిరిజన గ్రామాలకు వెంటనే రోడ్లు సౌకర్యం కల్పించి డోలిమోతలు అరికట్టలాని డిమాండ్ చేశారు. నాలుగు రోజులు క్రితం ఆవురువాడ పంచాయతీ లో పసువుల భందకు చేందిన సీదరి కోండలరావు 7 సంవత్సరాలు వయస్సు తన బిడ్డను 6 కిలో మీటర్లు దూరం డోలి కట్టి కోత్తకోట ఆసుపత్రిలో జాయిన్ చేసారని తెలిపారు. నిన్న రోలుగుంట మండలం ఆర్ల పంచాయితీలో నీలిభందలో గమ్మేల సింహద్రి 9 సంవత్సరాల కూతురిని డోలి కట్టి 5 కిలో మీటర్ల దూరం తీసికు వచ్చి రావికమతం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని తెలిపారు. నాన్ షేడ్యూల్డ్ ఏరియా మొత్తం గిరిజన ప్రాంతంలో ఇదే పరిస్థితి కోనసాగుతుందని తెలిపారు. శంకరం పంచాయతీ లోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన, తాడి, వలస, గోప్పూరు, రాయిపాలెం, రాజం పేట, వెలగలపాడు, కోత్తవలస, మామిడిపాలెం, గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస గెడ్డల పై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని అన్నారు. ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,20 కోట్ల ముప్పై లక్షలరూపాయలుతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు, నమ్మ బలికి ఎన్నికల అయి తోమ్మిది నెలలు అవుతున్నా కనీసం పట్టించు కోలెదన్నారు. వర్షం వస్తే గెడ్డలు దాటలేక గర్భిణీ స్త్రీలును, బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు. పిల్లలు స్కూలుకు వెళ్లాలన్న ముసలి వాళ్ళు ఆసుపత్రికి వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గోటి వాడ నుండి కోత్తవలస, వెలగలపాడు, గోప్పువూరు, తాడి వలస మీదుగా రాయిపాలెం, రాజంపేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించి నట్లు అవుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఓక్క గిరిజన గ్రామం ఉన్నా వారికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని పవన్ కల్యాణ్ వాగ్దానం నెరవేర లెదన్నారు. మాడుగుల నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం లోని ఎమ్మెల్యే, ఎంపీ లు, స్థానికులు కావక పోవడం ఇక్కడ గిరిజనుల సమస్యలు తెలియక పోవడం, వాటి పై వారికి అవగాహనా లేక పోవడం, గిరిజనల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత సంవత్సరం 108 కోత్త వలస గెడ్డ దాట లేక ఆగిపోవడం తో అక్కడి కక్కడే గిరిజనుడు చనిపోయాడని తెలిపారు. తాడి వలస గెడ్డ దాటలేక గర్భిణీ స్త్రీ, గెడ్డ లోనె ప్రసవించిందని తెలిపారు. వర్షకాలం వస్తే గెడ్డలు దాటే విధంగా రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా అందుబాటులో ఉండటం లేదన్నారు. తాడిపర్తి పంచాయతీ అజయ్ పురం కోత్తూరు, చుట్టు గెడ్డ, రాస గోప్పూరు, సిరిపురం, చినపిట్టగెడ్డ, కోండవీది, పెద గోర్రిగెడ్డ, చిన గోర్రిగెడ్డ, పసువుల భంద, కోనాం పంచాయతీ రేళ్ళల పాలెం, చేరుగుబిల్లి, మళ్ళీపాడు, జూజులపాలెం, బందవీది కోత్తవీది, జయపురం గిరిజన గ్రామాల ప్రజలకు డోలిమోతలు తప్పడం లేదన్నారు. చింతల పూడి పంచాయతీ లోని బోడిగరువు, నేరేళ్ళపూడి, మదన గరువు, గిరిజన గ్రామాలకు ట్రైబల్ డేవలప్ మెంట్ అబివృద్ధి నిధులతో రెండు కోట్లు కేటాయించిన వాటితో కోంత మేరకు పనులు జరిగాయి అని, ఇవి కూడ అసంపూర్తిగా నిలిచి పోయాయి అన్నారు. గర్సింగి పంచాయతీ లో కించు మండకు నేటికీ ఎటువంటి రోడ్డే సౌకర్యం లెదని తరాలు మారినా, గిరిజనులు తలరాతలు మాత్రం మారడం లెదన్నారు. అడవిలో జంతువులకు ఉన్న విలువైన గిరిజనులకు లేకపోవడం అన్యాయమన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్లు సమస్యలు పై ద్రుష్టి సారించి డోలిమోతలు అరికట్టాలని వెంకన్న డిమాండ్ చేశారు.



# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ  కొవ్వొత్తులతో నిరసన

**చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 27:** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ చోడవరంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్ దాడిలో మృతి చెందిన భారతీయులకు నివాళులర్పిస్తూ ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆదివారం సాయంత్రం జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ చోడవరం ఆధ్వర్యంలో దాడిని నివసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక స్వయంభూ శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న  కళామందిరం వద్ద సమావేశమై అక్కడ నుండి పాత బస్టాండు వరకు అక్కడనుండి కొత్తూరు జంక్షన్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. పాకిస్తాన్ పై ఏ చర్యలు తీసుకున్న తమ మద్దతు ఉంటుందని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మైచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జంపా ఈశ్వరరావు, చోడవరం మాడుగుల నియోజకవర్గాల చైర్మన్ దేవరపల్లి నవ కుమార్, ప్రోగ్రాం కార్యదర్శి జోగా తరుణ్ తేజ, మొల్లి నాగేష్, ప్రేమ్, జోగా చందు, సింగంపల్లి చంద్రశేఖర్, జోగా గోపి, ప్రసాదు దీపక్ చంద్ర మౌళి నాయుడు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో..... పహల్ గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా మండలంలోని లక్ష్మీపురం గ్రామస్తులు శాంతి ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులతో గ్రామం అంతా తిరిగి పాకిస్తాన్ చర్యలను దుయ్యబట్టారు. ఈ దాడిలో అసువులు బాసిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు భారీగా పాల్గొన్నారు.




# జిల్లా జడ్జ్ కు అపూర్వ స్వాగతం

**పెనుకొండ పెన్ సత్తా ఏప్రిల్ 27:** పట్టణం నందు రహదారులు భవనాలు అతిథి గృహంలో జిల్లా జడ్జి గా నియమితులు అయిన భీమ్ రావు కు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం పెనుకొండకు విచ్చేసిన జిల్లా జడ్జి భీమ్రావు కు అపూర్వ ఘన స్వాగతం పలికారు. జిల్లా జడ్జ్ కు స్వాగతం పలికిన వారిలో సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్, జూనియర్ సివిల్ జడ్జ్ బొజ్జప్ప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, ఆర్డీవో ఆనంద రావు, ఎమ్మార్వో శ్రీధర్, న్యాయవాదులు నాగరాజు, శివశర్మ, జావీద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి భీమ్ రావు మాట్లాడుతూ పెనుకొండకు జిల్లా కోర్టు రానున్నదని, అలాగే జిల్లా జడ్జి కు కావలసినటువంటి ఏర్పాట్లు చేయాలని, అలాగే కోర్టు సముదాయ భవనం ఏర్పాటుకు కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా జడ్జి కృష్ణదేవరాయల కాలంలో నిర్మించినటువంటి దేవాలయాలను పురాతన కట్టడాలను సందర్శించారు. కొండపైన ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్లి దర్శించుకున్నారు. జైనుల ప్రాముఖ్యత కలిగినటువంటి జైన దేవాలయం సందర్శించారు. జడ్జితో పాటుగా స్థానిక జడ్జీలు న్యాయవాదులు పాల్గొన్నారు.



# గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

**- రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన టూ టౌన్ సిఐ రెడ్డప్ప**

**ధర్మవరంపెన్ సత్తా ఏప్రిల్ 27:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో రౌడీషీటర్లు గొడవలు,అల్లర్లకు పాల్పడినా సృష్టించాలని చూసినా కఠిన చర్యలు తీసుకుంటామని టూ టౌన్ సిఐ రెడ్డప్ప హెచ్చరించారు. పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆదివారం రౌడీషీటర్లకు సిఐ రెడ్డప్ప కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. ఎవరైనా గొడవలకు వెళ్లినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గొడవలు, అల్లర్లను ప్రోత్సహించినట్లు తెలిసినా కూడా మీపై చర్యలు తప్పవని తెలిపారు. గొడవలకు దూరంగా ఉండాలని, కుటుంబంతో సంతోషమైన జీవితాన్ని గడపాలని సూచించారు.



# పెరగనున్న విమాన ఛార్జీల

**- అంతర్జాతీయ రూట్లలో 12 శాతం ఛార్జిల పెంపు**
**- పాకిస్థాన్ గగనతలం మూసివేత ప్రభావం**
**- డిజిసిఎ కీలక సూచనలు**



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారిపై మరింత భారం పెరగనుంది. పహెల్గాం ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్ ఆ దేశ గగనతలాన్ని మూసివేసింది. దీంతో భారత్‌లో రిజిస్టర్ అయిన అన్ని విమానాలతోపాటు ఇక్కడి యాజమాన్యంలో ఉన్న విమానాలు పాక్ గగనతలం గుండా ప్రయాణించేందుకు అనుమతి లేదు. యూరప్, అమెరికా, మిడిల్‌ఈస్ట్ తదితర దేశాలకు పాక్ గగనతలంపై నుంచి భారత విమాన సర్వీసులు వెళ్లే అవకాశాలు లేకపోవడంతో చుట్టూ తిరిగి ప్రయాణించడంతో వ్యయాలు పెరిగాయి దీనితో ఆ భారాన్ని ప్రయాణికులపై మోపాలని విమాన సంస్థలు నిర్ణయించాయి. దాదాపు 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచనున్నట్లు తెలుస్తోంది. భారత్ నుంచి ఉత్తర అమెరికా, బ్రిటన్, యూరప్ తదితర దేశాలకు వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికుల సమయం మరింత పెరిగిందని ఇప్పటికే ఎయిర్ ఇండియా, ఇండిగో లాంటి సంస్థలు తమ ప్రయాణికులకు సమాచారం ఇస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాలకు వెళ్లే విమాన ప్రయాణ సమయం 2 గంటల నుంచి 2.5 గంటల వరకు పెరిగిందని ఓ పైలట్ తెలిపారు. దీంతో చమురు, నిర్వహణ వ్యయం పెరగడంతో విమాన ఛార్జీలను పెంచాలని ఆయా సంస్థలు భావిస్తున్నాయన్నారు. ఢిల్లీ, అమృత్‌సర్, జైపూర్, లక్నో, వారణాసి తదితర నగరాల నుంచి ప్రయాణించేవారు అదనపు సమయం వెచ్చించడంతో పాటు అదనపు వ్యయం భరించాల్సి వస్తోందని విమానయాన సంస్థల వర్గాలు పేర్కొన్నాయి. ప్రయాణానికి అదనపు సమయం పట్టడం వల్ల ఇతర దేశాల్లో కనెక్టింగ్ విమానాలు అందుకోవడం కష్టం కావొచ్చు. ఇది కూడా ప్రయాణిలపై భారం పెంచనుంది. కాగా.. భారత విమానాలకు తమ గగనతలాన్ని పాక్ మూసివేయడం ఇదే మొదటిసారి కాదు. బాలాకోట్ వైమానిక దాడుల నేపథ్యంలో 2019 ఫిబ్రవరిలోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తింది. భారత విమానాలపై పాక్ ఆంక్షలు విధించిన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విమానయాన సంస్థలకు పలు సూచనలు జారీ చేసింది. అంతర్జాతీయ విమానాల రాకపోకలకు ప్రయాణ సమయం పెరగనున్న నేపథ్యంలో విమానయాన సంస్థలకు పలు అడ్వైజరీలు జారీ చేసింది. విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రయాణికులకు అందించాలని సూచించింది. విమానాల్లో ప్రయాణికులకు భోజనం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, కస్టమర్‌కేర్ సర్వీసులతో సహా ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొంది.

# పదిలో ఉత్తమ మార్కులు సాధించిన పేద చేనేత విద్యార్థులకు సత్కారం

**బాపట్ల పెన్ సత్తా ఏప్రిల్ 27:** జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మను బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రోజున పందిళ్ళపల్లి, వేటపాలెం, దేశాయిపేట, జాండ్రపేట ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పేద చేనేత విద్యార్థినీ, విద్యార్థులకు మెమొంటోలు, నగదు పురస్కారములు ఇచ్చి, శాలువాతో సత్కరించి, పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సత్రం మల్లేశ్వరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా స్థాయిలో పందిళ్ళపల్లి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ కు చెందిన సజ్జా దివ్యశ్రీ 596/ 600 మార్కులకు సాధించినందుకు తల్లిదండ్రులను అభినందిస్తూ, సజ్జా దివ్యశ్రీ కి 2116/- రూపాయల నగదు పురస్కారము, మెమెంటో, పూల బొకేలను అందజేసి, శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ మంచి మార్కులు సాధించిన సజ్జా దివ్యశ్రీ ని, నిరుపేద చేనేత కుటుంబాలను చెందిన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో ఉన్నత చదువుల్లో కూడా మంచి ఫలితాలు సాధించి, మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని వారిని ఆశీర్వదించటం జరిగింది . అదే విధముగా ఉత్తమ స్థాయిలో ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు

1)కుందుం శ్యామ సాయి శ్రీ 589, 2) పృధివి ధనుష్ 589, 3)గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 587, 4)బండ్ల షణ్ముఖ ప్రియ 585, 5)పేరక గీతిక 585, 6) పేరిచెట్ల కనిష్క 578, 7) గుంటూరు యామిని యోజిత 576, 8) పింజల యశ్వంత్ మణికుమార్ 584, 9) బాలం శ్రీనివాసులు 571, బీవీ అండ్ బి ఎన్ హై స్కూల్ జాండ్రపేట, ఒకరునకు 11,00/ మొత్తం 11 మంది విద్యార్థులకు రూపాయలు నగదు పురస్కారములు, మెమొంటోలు, పూలబొకేలు ఇచ్చి, శాలువాల తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు సత్రం మల్లేశ్వర రావు, బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ కుర్మా రాహుల్జీ అధ్యక్షులు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, ఒలుకుల మోహనరావు అధ్యక్షులు దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం, కర్ణ లక్షారావు మాజీ అధ్యక్షులు దేవల మను బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం, యారాసు అరుణ్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి మరియు జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి, చింతా రాము కోశాధికారి పృద్వి ఆదిశేషు ఏ ఐ డబ్వ ఎఫ్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు మరియు జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బుసము శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్, నాసిక జగన్మోహన్రావు వైస్ ప్రెసిడెంట్ , గుత్తి బాలసుబ్రమణ్యం వైస్ ప్రెసిడెంట్, జాగాబత్తుని పోతురాజు సెక్రటరీ, పిచ్చుక భార్గవ్ రామ్ జాయింట్ సెక్రెటరీ, ధోగుపర్తి రాజేష్ జాయింట్ సెక్రెటరీ,

పింజల సుబ్రహ్మణ్యం సభ్యులు దేవలమను బ్రహ్మదేవాంగ సంక్షేమ సంఘం, సభ్యులైన గుంటూరు యాజ్ఞేశ్వర రావు, కుందుం నాగరాజు, బైన రాజేష్, సజ్జా పెద్ద కోటేశ్వరరావు, నాసిక శివాజీ తదితరుల పెద్దలు పాల్గొన్నారు.



# వెన్నుపూస విరిగిన శ్రీనుకి బారీ సాయం

**- సాయానికి 10 రూపాయల పేరుని సార్ధకం చేస్తూ నిస్వార్థ సేవలో సంస్థ సభ్యులు**

**నక్కపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 27:** కొబ్బరి చెట్టు పై నుండి పడి వెన్నుపూస విరిగి మంచానికే పరిమితమైన శ్రీను కి అండగా నిలిచిన సాయానికి 10 రూపాయలు సేవా సంస్థ. శ్రీను ఆపరేషన్ కోసం సాయానికి 10 రూపాయలు సేవా సంస్థ 15,09,951 లక్షల రూపాయల భారీ ఆర్థికసాయం అందించింది. ఆదివారం ఈ మొతాన్ని నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీను కుటుంబానికి అందజేయడం జరిగింది. కూలి పని చేస్తూ కొబ్బరి చెట్టు పై నుండి కింద పడిపోయి వెన్నుపూస విరిగి మంచానికే పరిమితమైన శ్రీనివాస రావుకి నెలలు నిండని చిన్న పసి పాప, భార్య వున్నారు. ఆర్థికంగా ఇబ్బదులు పడుతున్న శ్రీను కుటుంబానికి సాయానికి 10 రూపాయలు సేవా సంస్థ అండగా నిలిచింది. వివరాలలోకి వెళితే అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చిన్నదొడ్డిగల్లి గ్రామానికి చెందినటువంటి దొంగల శ్రీను కూలి పని నిమిత్తము కొబ్బరి చెట్టు ఎక్కి కాయలు కోస్తుండగా చెట్టు పైనుంచి కింద పడి వెన్నుపూస విరిగిపోవడం జరిగింది. హాస్పిటల్ లో చూపించగా ఆపరేషన్ కి సుమారు 6 లక్షల ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది, నిరుపేదరికంతో నా అనే వాళ్ళు ఎవరూ లేకపోవడంతో ఆపరేషన్ చేయించే స్థోమత లేక దిక్కుతోచని స్థితిలో ఇంటి వద్ద మంచానికే పరిమితమై ఉన్నారు. ఈ సమయంలో తెలిసిన వారి ద్వారా సాయానికి 10 రూపాయలు సేవా సంస్థ సభ్యులను సంప్రదించి ఆపరేషన్ నిమిత్తం ఆర్థికసాయం కోరడం జరిగింది. వెంటనే సంస్థ అధ్యక్షులు ఏసుబాబు, సారథి టీం సభ్యులతో కలిసి శీను ఇంటికి వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకొని చలించిపోయి, తమ వంతు సాయంగా ఏమైనా చేయాలి అని శీను, వారి యొక్క కుటుంబ పరిస్థితి మొత్తాన్ని ఒక వీడియో రూపంలో చిత్రీకరించి తన సంస్థ సభ్యులు, స్నేహితుల సహాయంతో సోషల్ మీడియా ద్వారా విరాళాలు రూపంలో 15,09,951 రూపాయలు సేకరించి అందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఏ ఎమ్ ఏ ఎల్ కాలేజ్ బాటనీ లెక్చరర్ డాక్టర్. ఎం హరిబాబు, ప్రముఖ హెూమియోపతి డాక్టర్ శశిధర్, మనం ట్రస్ట్ చైర్మన్ రమేష్, శెట్టిపాలెం గ్రామ సర్పంచ్ అల్లు రామనాయుడు, శెట్టిపాలెం గ్రామ యువ నాయకులు గొర్లి వాసుదేవ నాయుడు, సంస్థ సభ్యులు, ఖాన్, సాయి, లహరి దాతలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. చిన్నవయసులోనే గొప్ప మనసుతో ఇంత భారీ మొత్తంలో సాయం అందించిన సాయానికి 10 రూపాయలు సేవా సంస్థని, సంస్థ సభ్యులని శ్రీను కుటుంబంతో పాటు పలువురు అభినందించారు.



# మొదటి సినిమా పారితోషికం రూ.2500 : నాని

'నా మొదటి జీతం రూ.2500. క్లాప్ అసిస్టెంట్‌గా పని చేసినందుకుగాను ఇచ్చారు. అది డబ్బు రూపంలో కాకుండా చెక్ ఇచ్చారు. అయితే ఆ నిర్మాణ సంస్థ ఏదో కారణాలతో వేరే బ్యాంకుకు మారిపోయింది. అప్పటికే అందరూ చెక్‌ను తమ ఖాతాల్లో డిపాజిట్ చేసుకున్నారు. నేను మాత్రం ఆ చెక్కును అందరికీ చూపించుకుంటూ 20 రోజులపాటు తిరిగాను. ఆ తర్వాత బ్యాంకుకు వెళ్లి విత్‌డ్రా చేద్దామంటే ఆ చెక్కుబౌన్స్ అయ్యింది. మళ్లీ వెళ్లి ఆ సంస్థ ప్రతినిధులను అడగటం ఇష్టం లేక దాన్ని అలాగే దాచుకున్నాను. ఆ డబ్బులు నాకు రాకపోయినా మంచి జ్ఞాపకంగా ఉండిపోయింది. రెండో సినిమా 'అల్లరి బుల్లోడు'కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశా. మొదటి నెల రూ.4000 పారితోషికం ఇచ్చారు. చెక్‌మాత్రం వద్దని చెప్పే రూ.100ల నోట్లు ఇచ్చారు. వాటిని జేబులో పెట్టుకుని నేనే హైదరాబాద్ కింగ్ అన్నట్లుగా తిరిగాను. నా ఫ్రెండ్స్‌ను బయటకు తీసుకెళ్లాను. దానితోపాటు తర్వాత మూడు నెలల జీతం దాచిపెట్టి అమ్మానాన్నలకు ఉంగరాలు చేయించాను. రాధా గోపాలం, అస్త్రం, ఢ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేశాను. అష్టాచమ్మా సినిమాతో హీరోగా మారా. స్నేహితుడా, భీమిలి కబడ్డీ జట్టు, అలా మొదలైంది, పిల్ల జమీందార్, ఈగ, ఎటో వెళ్లిపోయింది మనసు, ఎవడే సుబ్రహ్మణ్యం, భలే భలే మగాడివోరు, జెంటిల్‌మన్, మజ్ను, నేను లోకల్, నిన్నుకోరి, జెర్సీ, శ్యామ్ సింఘా రాయ్ , దసరా, హాయ్ నాన్న, హిట్ వంటి అనేక సినిమాలు చేశాను' అని కథానాయకుడు నాని అన్నారు. మే 1 ఆయన నటించిన 'హిట్ 3 సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఆయన తన జ్ఞాపకాలని మీడియాతో పంచుకున్నారు .



# శ్రీలంకపై భారత్ అలవోక గెలుపు

**కొలంబో :** మహిళల ట్రయాంగులర్ సిరీస్‌లో భాగంగా జరుగుతోన్న మ్యాచ్‌లో శ్రీలంకపై భారత్ అలవోకగా గెలుపు సాధించింది. 148 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక వికెట్ నష్టపోయి 29.4 ఓవర్లలో భారత్ ఛేదించింది. స్మృతి మంధాన (43) పరుగులు చేసి ఓటమిని చవిచూడగా, ప్రతీక రావల్ (50), హర్లీన్ డియోల్ (48) చక్కటి భాగస్వామ్యంతో జట్టును గెలిపించారు. శ్రీలంక బౌలర్లలో ఇనోక రణవీర ఒక వికెట్ తీశారు. వర్షం కారణంగా 50 ఓవర్ల మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించిన సంగతి తెలిసిందే.





# సరికొత్త రికార్డు సృష్టించిన ముంబయి ఇండియన్స్

**- హార్దిక్ సేనకు వరుసగా ఐదో విజయం**
**- నిప్పులు చెరిగిన పేస్ ద్వయం బుమ్రా, బౌల్ట్**
**- సూపర్‌జెయింట్స్‌పై 54 పరుగులతో గెలుపు**

ఐదు మ్యాచుల్లో ఒక్క విజయమే సాధించిన ముంబయి ఇండియన్స్ ఇప్పుడు ఐదు మ్యాచుల్లో ఐదు విజయాలతో దూసుకెళ్తోంది. వాంఖడెలో లక్నో సూపర్‌జెయింట్స్‌పై ముంబయి ఇండియన్స్ 54 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐపిఎల్ లీగ్ దశలో సూపర్‌జెయింట్స్‌పై ముంబయి ఇండియన్స్‌కు ఇదే తొలి విజయం కావటం విశేషం. ఓవరాల్‌గా ఆరో విజయంతో పాయింట్ల పట్టికలో ముంబయి ఇండియన్స్ రెండో స్థానానికి ఎగబాకింది.

ముంబయి : లీగ్ దశలో లక్నో సూపర్ జెయింట్స్ గండాన్ని ముంబయి ఇండియన్స్ ఎట్టకేలకు అధిగమించింది. ఐపీఎల్‌లో ఇప్పటివరకు లీగ్ దశలో ఆరు సార్లు తలపడిన ముంబయి ఇండియన్స్ ఏ మ్యాచ్‌లోనూ గెలుపు గీత దాటలేదు. బ్యాట్‌తో, బంతితో భీకర ఫామ్‌లో ఉన్న హార్దిక్‌సేన ఆదివారం వాంఖడెలో సూపర్‌జెయింట్స్‌కు షాక్ ఇచ్చింది. విజయంపై కన్నేసి ముంబయికి వచ్చిన లక్నో భారీ పరాజయం మూటగట్టుకుంది. 216 పరుగుల ఛేదనలో లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 161 పరుగులకు కుప్పకూలింది. మిచెల్ మార్ష్ (34, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), నికోలస్ పూరన్ (27, 15 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), ఆయుశ్ బదాని (35, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), డెవిడ్ మిల్లర్ (24, 16 బంతుల్లో 3 ఫోర్లు) మెరిసినా.. ఆ జట్టుకు 54 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ముంబయి పేసర్లు జశ్‌ప్రీత్ బుమ్రా (4/22), ట్రెంట్ బౌల్ట్ (3/20), స్పిన్నర్ విల్ జాక్స్ (2/18) తొమ్మిది వికెట్లు పడగొట్టి లక్నో పతనాన్ని శాసించారు. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 215 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ (58, 32 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (54, 28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో కదం తొక్కగా.. నమన్ ధిర్ (25 నాటౌట్, 11 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కార్బిన్ బాచ్ (20, 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించిన విల్ జాక్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. అగ్రశ్రేణి పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా మరో ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా లసిత్ మలింగ (170) రికార్డును అధిగమించిన బుమ్రా 174 వికెట్లతో ముందంజ వేశాడు.



# ఈడీ విచారణకు హాజరు అవలేకపోయిన మహేష్ బాబు

**తెలంగాణ :** సాయిసూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీల మనీలాండరింగ్ కేసుకు సంబంధించి హీరో మహేష్ బాబు పోలీసుల విచారణకు రాలేకపోయారు. మూవీ షూటింగ్ కారణంగా ఏప్రిల్ 28వ తేదీ రోజున (సోమవారం) విచారణకు హాజరు కాలేకపోతున్నానని, కొత్త తారీఖు కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి లేఖ రాశారు. సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ సంస్థలు వట్టినాగులపల్లిలో ప్రాపర్టీ ఎన్‌క్లేవ్‌లు ప్రారంభించాయి. వీటి కోసం కొనుగోలుదారులకు రూ.3.25 కోట్ల చొప్పున ఒప్పందాలు చేశారు. అడ్వాన్స్‌గా రూ.1.45 కోట్లు వసూలు చేసినా, ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో బాధితులు ఫిర్యాదు చేశారు. సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ సంస్థలు అక్రమ లావాదేవీలకు సంబంధించి 100 కోట్ల రూపాయలు మోసం చేశాయని ఆరోపణలు ఉన్నాయి.



# మే 9న సమంత 'శుభం' విడుదల

టాలీవుడ్ కథానాయిక సమంత రుత్ ప్రభు నిర్మించిన చిత్రం 'శుభం'. మే 9న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. హారర్, కామెడీ, వ్యంగ్యం కలగలిసిన డ్రామా. 'ఆల్ఫామేల్' భావనపై చమత్కారమైన ఇతివృత్తంతో ఈ సినిమా తెరకెక్కింది. దర్శకత్వం ప్రవీన్ కండ్రేగుల, రచన వసంత మార్గంటి. శ్రీయా కొంతం, శాలిని కొండేపూడి, చరణ్ పేరి, హర్షిత్ మల్గిరెడ్డి నటించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌లో ఒక జంట, వారి వివాహం, కుటుంబ జీవన విషయాలను ప్రస్తావించారు. సమంత నిర్మాణంలో వస్తున్న తొలి చిత్రం ఇదే. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ నిర్మించింది.






# పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లిన ఆర్సీబీ

**- ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపు**



వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు స్వంత మైదానంలో తడబడింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది . ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆర్సీబీ ఆరు వికెట్ల తేడాతో గెలిపింది. కింగ్ కోహ్లీ మరోసారి అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ విభాగాల్లో రాణించిన ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడతూ బెంగళూరు బౌలర్లు చక్కగా బౌలింగ్ చేశారు. ముఖ్యంగా హాజెల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ చేసి పరుగులు రాకుండా కట్టడి చేశారు. ఢిల్లీ బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (41) టాప్ స్కోరర్. ఓపెనర్లు అభిషేక్ పోరెల్ (28), డుప్లెసిస్ (22) మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. చివర్లో స్టబ్స్ (34) కీలక పరుగుల చేశఆడు. దీంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ మూడు వికెట్లు తీశాడు. హాజెల్‌వుడ్ రెండు వికెట్లు తీశాడు. యశ్ దయాల్, కృనాల్ పాండ్యా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఢిల్లీ నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆర్సీబీ ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయింది. జాకబ్ (12), పడిక్కళ్ (0), పటిదార్ (6) త్వరత్వరగా వికెట్ కోల్పోవడంతో 26 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఆర్సీబీ కష్టాల్లో పడింది. అయితే విరాట్ కోహ్లీ (61), కృనాల్ పాండ్యా (73 నాటౌట్) భారీ భాగస్వామ్యం నెలకొల్పడంతో ఆర్సీబీ విజయం సాధించింది. చివర్లో టిమ్ డేవిడ్ (19) కీలక పరుగులు చేశాడు. దీంతో ఆర్సీబీ 18.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది

# శ్రీవారి సుప్రభాత సేవలో హిట్-3 చిత్ర బందం

**తిరుమల:** సినీ నటుడు నాని, హిట్-3 కథానాయిక శ్రీనిధి శెట్టితో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. హిట్-3 సినిమా మే 1న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆ చిత్ర బృందం అలిపిరి నుంచి మెట్ల మార్గంలో తిరుమల చేరుకుని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. ఆదివారం ఉదయం సుప్రభాత సేవలో పాల్గొని బృందం సభ్యులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



"PEN SATTA" Telugu Daily Printed, Published and owned by CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Published at D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021. Editor : CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Cell : 98853 15759, RNI.NO.APTEL/2023/87729, E-mail:anilchintamaneni@gmail.com